RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | బుధవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 209 | జులై 16, 2025 | వెల : రూ.3-00



## ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం నూతన రికార్డు

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**
ఉస్మానియా యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సరికొత్త చరిత్రను సృష్టించింది. విభాగం విద్యార్థుల్లో 90 శాతం మంది క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లలో ఉద్యోగాలు 4లో..



# గం'జాయ్' స్పాట్స్ @మిల్స్ కాలనీ..?

**- చాప కింద నీరులా విస్తరిస్తున్న మత్తు మహమ్మారి**

**- తూతూ మంత్రంగా పెట్రోలింగ్..!**

**- యువత మత్తు వదిలేనా?**

**వేద న్యూస్, ఫోకస్ టీమ్ :**
పిల్లలు బాగా చదువుకొని ప్రయోజకులుగా మారుతారని తల్లిదండ్రులు రూ.లక్షల కొద్ది ఫీజులు కట్టి చదివిపిస్తుంటే.. కొంతమంది యువత తప్పటడుగులు వేస్తున్నారు. ఖరీదైన ఫోన్లు..ల్యాప్ టాప్ లు..బ్రాండెడ్ దుస్తులు ధరించి బలాదూర్ గా తిరుగుతున్నారు. పుస్తకాలతో కుస్తీ పట్టాల్సిన వారు గంజాయి మత్తులో తూగుతున్నారు. నూతన ఆవిష్కరణతో దూసుకెళ్లాల్సిన వారు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. తాత్కాలిక ఆనందాల కోసం బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు. విద్యార్థులు కొందరు తమ లక్ష్యం కోసం పరితపిస్తుంటే.. అత్యధిక మంది విద్యార్థులు గంజాయి మత్తులో మునుగుతున్నారు.

**నియంత్రణపై హడావుడికే పరిమితం..!**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో లక్ష్మీ నగర్, కరీమాబాద్ రామస్వామి ఆలయం గ్రౌండ్, కరీమాబాద్ ఎన్ఎస్పీ ఎదురు గల్లీ,ఎస్సీ కాలనీ (నాగమయ్య) స్మశాన వాటిక, జక్కుల్లోద్దిఖిలా వరంగల్ మొదటి కోట,బట్టుపల్లి సాయినాథ్ ఎస్టేట్ ప్రాంతం,బీఆర్ నగర్ నిరుపయోగంగా ఉన్న రాజీవ్ గృహాలు,తాళ్ళ పద్మావతి ప్రాంతం,ఎస్ ఆర్ ఆర్ తోట, మూసి వేయబడ్డ సరోజి టాకీస్ గల్లీ లాంటి ప్రాంతాలను.. గంజాయి సేవించే యువత .. అడ్డాగా మార్చుకొని విచ్చలవిడిగా మత్తులో తేలాడుతున్నారు. దీంతో చుట్టుపక్కల ఇండ్లలో ఉండే ప్రజలు ఎక్కువగా మహిళలు భయాందోళనకు గురవుతున్నారు. కాగా పోలీసులకు సమాచారం అందుతున్నా పైపైన హడావుడికే పరిమితం అవుతున్నాయన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.

**తూతూ మంత్రంగా పెట్రోలింగ్..!**

వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాంప్లికేట్ స్టేషన్ ఏదైనా ఉందంటే అది మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ అని చెప్పుకోవచ్చు. పోలీస్ స్టేషన్ నిత్యం ఫిర్యాదుదారులతో కలకలలాడుతూ ఉంటుంది. అలాంటి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ మాత్రం తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీసులు రాత్రి వేళలో గంజాయి సేవించే అడ్డాలపై.. ఫోకస్ చేసి యువతను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# గొడవలకు అడ్డాలుగా బెల్ట్ షాపులు..!

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**
రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలోని బెల్ట్ షాపులలో మందుబాబులు మద్యం సేవించి మత్తులో తూలుతూ, ఘర్షణ పడుతూ గొడవలకు దిగుతున్నారు. ఇలా బెల్ట్ షాపుల వద్ద మందుబాబుల గొడవలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ గొడవలతో సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా మందుబాబుల గొడవలు రోజు రోజుకి సమాజంలో కామన్‌గా మారుతున్నాయి. ఇలా గ్రామాలలోని బెల్ట్ షాపుల వద్ద మందుబాబులు మద్యం మత్తులో గొడవలకు దిగే విషయంపై బెల్ట్ షాప్ ఓనర్లు ఎలాంటి బాధ్యత లేనట్లు మౌనంగా ఉండటం విమర్శలకు దారితీస్తుంది. ఇల్లంతకుంట మండలంలో 33 గ్రామపంచాయతీలు ఉన్నాయి.వీటి పరిధిలో చాలానే బెల్ట్ షాపులు నడుస్తున్నాయి.కానీ సంబంధిత శాఖ అధికారులు కూడా అటువైపు కన్నెత్తి చూడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. రాపాక గ్రామంలోని నిత్యం మందుబాబుల మధ్య గొడవలకు కారణమవుతున్న బెల్టుషాపులపై, బెల్ట్ షాప్ ఓనర్లపై సంబంధిత శాఖ ఉన్నత అధికారులు దృష్టి సారించి గ్రామాలలో మందుబాబుల గొడవల వలన సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసి, నిబంధనలు అతిక్రమించిన షాప్ ఓనర్లపై, షాపులపై విచారణ జరిపి కఠినంగా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.





# పైపులను దొంగలించిన నాయకుడు..!?

**- చూసి చూడనట్టు వివరిస్తున్న సంబంధిత అధికారులు**

**- విచారణ జరిపి చట్టరీత్య చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి**

**వేద న్యూస్, ఇల్లంతకుంట :**
రాజన్న సిరిసిల్ల జిల్లా, ఇల్లంతకుంట మండలంలో నర్సక్కపేట – జవార్ పేట గ్రామాల మధ్య రాకపోకలు కొనసాగించే దారిలో బిక్క వాగు ఉంది. గత ప్రభుత్వ హయాంలో ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్న సమయంలో ప్రయాణికుల రాకపోకలకై వాగుపై తాత్కాలిక రోడ్డు వేసే క్రమంలో వాగు నీరు వెళ్లడానికి పైపులను వేశారు.కొన్ని రోజుల తర్వాత బ్రిడ్జి నిర్మాణం పూర్తి జరిగిన అనంతరం తాత్కాలిక రోడ్డు నిర్మాణానికి ఉపయోగించిన పైపులు నిరుపయోగంగా మారడంతో, ఇదే అదునుగా భావించిన ఓ పార్టీ నాయకుడు ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రి సమయంలో 5 పైపులను దొంగలించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క పైపు విలువ సుమారు 25వేల రూపాయలు విలువ చేస్తుంది. అంటే ఈ లెక్కన ఒక లక్ష 25వేల రూపాయల ప్రభుత్వ ధనాన్ని ఆ పార్టీ నాయకుడు దొంగిలించినట్టే అని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ఇలా ప్రభుత్వ సొమ్మును ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రికి రాత్రే దొంగిలించడం చట్టరీత్యా నేరమని అతడికి తెలియదా..?అసలు ప్రభుత్వ ధనాన్ని ఎటువంటి అనుమతులు లేకుండా దొంగిలిస్తున్న సమయంలో సంబంధిత శాఖ అధికారులు ఏం చేస్తున్నారు..? దీనిపై ఎందుకు విచారణ చేసి చర్యలు తీసుకోవడం లేదు? అని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది ఇలా ఉంటే అధికారుల అండదండలతో తనని ఎవరు ఏమి చేయలేరు అనే ధైర్యంతో ఇలా ప్రభుత్వ ధనాన్ని మాయం చేయడానికి ఆ నాయకుడు సిద్ధమైనట్లు తెలుస్తోంది. అదే సామాన్య ప్రజలు ఇలా చేస్తే అధికారులు చూస్తూ ఊరుకునే వారా?. లేని పోనీ హడావిడి చేసి చట్టాన్ని చేతిలోకి తీసుకొని విచారణ, కేసులు వంటి చర్యలు తీసుకొని ఉండేవారు కదా? రాజకీయ పార్టీ నాయకుల విషయానికి వస్తే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు, చూసి చూడనట్లు వ్యవహరించడం పై పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.ఏదేమైనా సంబంధిత ఉన్నతాధికారులు ఈ ఘటనపై విచారణ జరిపి మాయమైన ప్రభుత్వ సామాగ్రిని పార్టీ నాయకుడు నుండి రికవరీ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, కోరుతున్నారు.



## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక చేయూత

**వేద న్యూస్, శాయంపేట:**
శాయంపేట మండల కేంద్రంలోని 1999–2000 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన తమ తోటి స్నేహితుడు నాలికె భిక్షపతి తండ్రి నాలికె నర్సయ్య అనారోగ్య కారణాల వలన మృతి చెందారు. తమ తోటి స్నేహితులు రూ. 11వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాసాని భాస్కర్, కందగట్ల సంతోష్, మార్త సుమన్, బాసని రవి ,పోలబోయిన రాజేందర్, మాదారపు సూర్యప్రకాష్, ఎండీ అంకుశావళి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ 'స్థానిక' ఎన్నికల సన్నాహక సమావేశం

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**
ఎల్కతుర్తి మండంల కేంద్రంలోని ఎస్ఆర్ఎం ఫంక్షన్ హాల్‌లో మంగళవారం బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు ముఖ్య అతిథులుగా ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుడితాడి చిరంజీవిలు హాజరయ్యారు. రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. 'స్థానిక' ఎన్నికలలో మండలంలోని అన్ని గ్రామాలలో వార్డ్ మెంబర్, సర్పంచ్, జెడ్పీటీసీ స్థానాలను గెలిచే అవకాశముందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్,



బీఆర్ఎస్ పట్ల విసిగిపోయి ఉన్నారని పేర్కొన్నారు. బీజేపీ తరఫున నిలబడిన ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవడానికి ప్రయత్నించాలని, గ్రామాలలో కాషాయపు జెండా ఎగురవేయాలని కోరారు. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ప్రజల దాహార్తి తీర్చేందుకు బోర్లు, నడవడానికి కూడా దారిలేని ఊర్లలో సీసీ రోడ్లు కమ్యూనిటీ హాల్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి పథంలో కరీంనగర్ ముందుందని వివరించారు.

# పంచాయితీ.. 2 ప్రాణాలు

**- భార్యాభర్తల గొడవలో ఇద్దరు యువకులు మృతి**

**- విచక్షణారహితంగా కత్తులతో దాడి**

**- మరికొంతమందికి తీవ్ర గాయాలు**

**వేద న్యూస్, పెద్దపల్లి:**
భార్యాభర్తల పంచాయితీ ఇద్దరు యువకుల ప్రాణాలు కోల్పోయేలా చేసింది. గొడవ తెంపాలని నిర్వహించుకున్న సమావేశంలో భర్త తరఫు వారిపై భార్య తరఫు వారు ఒక్కసారిగా విరుచుకుపడి విచక్షణారహితంగా కత్తులతో దాడి చేశారు. ఈ ఘటన పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం సుగ్లాంపల్లిలో మంగళవారం జరిగింది.స్థానికుల కథనం ప్రకారం..పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామానికి చెందిన అమ్మాయి తరఫు వారు, ఓదెల మండలానికి చెందిన అబ్బాయి తరఫు వారు పంచాయితీ విషయంలో సుగ్లాంపల్లి గ్రామంలో సమావేశమయ్యారు. భార్యాభర్తల గొడవ విషయంలో చర్చిస్తున్న క్రమంలోనే ఒక్కసారిగా అమ్మాయి తరఫు వారు కత్తులతో అబ్బాయి తరఫు వారిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పెద్దపల్లి మండలం రాగాపూర్ కు చెందిన గాండ్ల గణేష్, మోటం మల్లేష్ మృతిచెందగా, మోటం మధునయ్య పరిస్థితి విషమంగా ఉంది. అలాగే మోటం సారయ్య తలకు గాయం కావడంతో పాటు మరికొందరు గాయపడ్డారు. గాయపడ్డ వారిని సుల్తానాబాద్ కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.



## గడువు తీరిన పాత విడి బాగాలు,ఫర్నిచర్ వేలం

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి:**
జిల్లా పోలీస్ కార్యాలయంలోని గడువు తీరిన వివిధ రకాల పాత టెంట్లు,ఐటీ విభాగానికి చెందిన కంప్యూటర్లు, పర్నిచర్ వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 19 న ఉదయం 10.00 గంటలకు జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ వేలంలో వివిధ రకాల పాత టెంట్లు,ఐరన్ లీడింగ్ చైన్లు, కార్పెట్లు,హెల్మెట్లు,ఐటీ విభాగానికి చెందిన పర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్లు,తదితర విడి విభాగాలు వేలం వేయనున్నారని అన్నారు. వేలంలో పాల్గొనేవారు 19 న ఉదయం 10 గంటలకు జిల్లా కార్యాలయంలో నిర్వహించే వేలంలో పాల్గొనగలరని తెలిపారు.పూర్తి వివరాల కొరకు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సంతోష్ ని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 8712670169 కోరారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

**వేద న్యూస్, చొప్పదండి**

పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా - సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొలిమికుంటలో గ్రామ ఇంచార్జి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సత్తు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో అవినీతి లేని పరిపాలన అందిస్తున్నామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి ఆశీర్వ దించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, నాయకులు ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్, మునిగాల చందు, తాళ్ళపెల్లి శ్రీనివాస్, మావురపు రాములు, గుర్రం రమేష్, తోడేటి డేవిడ్, ఆకుల సురేష్, అనుమల్ల సత్యం, గుంటి స్వరూప, గోస్కుల కొమురెల్లి, కొట్టె చందు, నూనె చందు, కనుమల్ల రాజశేఖర్, బొడిగె తిరుపతి, చిల్ల ఐలయ్య, పెరుక శ్రీనివాస్, బండారి రాజేశ్, నూనె శేఖర్, జహంగీర్, బండారి అఖిల్, వడ్లూరి నాగరాజు, రాజ్ కుమార్, చొక్కల్ల లక్ష్మణ్, గుర్రం చిన్న రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





## విద్యార్థులు లక్ష్య సాధనకు కృషి చేయాలి

- విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**వేద న్యూస్:రాజన్న సిరిసిల్ల :**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో 10వ తరగతి పిల్లలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ మహేష్ బి గీతే, ఎమ్మెల్సీ అంజి రెడ్డిలతో కలిసి సైకిళ్ళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ విద్య, వైద్యం రూపంలో రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరికి సహాయం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు మోడీ గిఫ్ట్ పేరిట 10వ తరగతి చదివే బాల బాలికలకు ఉచితంగా సైకిల్ అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు మొదటి ఆస్తి సైకిల్ అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నుప్రోత్సహించాలని సైకిల్స్ అందించామని అన్నారు.నాణ్యమైన సైకిల్ అందిస్తున్నామని, వీటిని వినియోగించి విద్యార్థులు సకాలంలో తరగతి గదులకు హాజరు కావాలని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాలలో కూడా 10వ తరగతి చదివే విద్యార్థులకు మోడీ గిఫ్ట్ కింద సైకిల్స్ అందిస్తామని అన్నారు. ఎల్.కే.జి నుంచి 6వ తరగతి చదివే విద్యార్థులకు మోడి కిట్స్ పేరిట బ్యాగ్, నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, పెద్ద పెద్ద కంపెనీలు వివిధ పనులపై వచ్చినప్పుడు వారితో చర్చించి సీ.ఎస్.ఆర్. నిధుల ద్వారా ఈ కార్యక్రమాలను అమలు చేస్తు న్నామని తెలిపారు. చిన్నతనంలో గంటకు 15 పైసలు, 40 పైసలు కిరాయి తెచ్చుకొని సైకిల్ నడిపేవారిమని కేంద్రమంత్రి గుర్తు చేసుకు న్నారు. సైకిల్స్ వినియోగించుకొని విద్యార్థులు ఉన్నత చదువులు చదువు కోవాలని అన్నారు. చిన్నతనం నుంచి అనేక ఇబ్బందులు గురైనప్పటికీ బాబా సాహెబ్ అంబేద్కర్ బాగా చదువుకొని దేశానికి రాజ్యాంగం రచ్చించే స్థాయికి ఎదగారని అన్నారు.సిరిసిల్ల జిల్లా కలెక్టర్ నిబద్ధతతో పని చేస్తు న్నారని అన్నారు. యూ.పి. రాష్ట్రానికి చెందిన కలెక్టర్, మహా రాష్ట్ర కు చెందిన ఎస్పీ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కృషి చేయడం వల్ల గొప్ప స్థాయికి ఎదిగామని అన్నారు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థుల ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి సైకిల్స్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. చిన్నతనంలో సర్వ శిక్షా అభియాన్ లో చదువుకునే రోజుల్లో తాను పడిన ఇబ్బందులు విద్యార్థులకు ఉండవద్దని బహుమతిగా సైకిల్స్ అందిస్తున్నామని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఇన్చార్జి డిఈఓ వినోద్ కుమార్, స్థానిక నాయకులు, విద్యార్థులు, ప్రజలు సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.




## పాఠశాలలో బోనాల పండుగ

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ (ఎస్సీ కాలనీ)రైలు-బడి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పండుగను ఆషాడ మాసంలో ప్రారంభించి శ్రావణమాసం చివరిదాకా జరుపుకుంటారు. వర్షాలు బాగా కురవాలని పాడి పంటలు బాగా అభివృద్ధి చెందాలని ప్రజలంతా ఎట్లాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలని అమ్మవారిని గ్రామదేవతలను కోరుకుంటూ జరుపుకునే పండుగ ఇది. అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనువోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి , తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ



**వేద న్యూస్, నెక్కొండ :**

నెక్కొండ పట్టణానికి చెందిన పొట్లపల్లి వీరస్వామి మరియు ఓర్సు సమ్మక్కలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెండ్యాల హరి ప్రసాద్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈదునూరు సాయి, కృష్ణ రామలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ కోశాధికారి కెవి సుబ్బారెడ్డి, ఓబీసీ సెవెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్, మార్కెట్ డైరెక్టర్ బొమ్మెర బోయిన రమేష్, మండల నాయకులు గుంటుపల్లి ప్రభాకర్ రావు, కక్కెర్ల నాగయ్య, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్ర బోయిన శ్రీకాంత్, బత్తుల చిన్న సుబ్బారెడ్డి, తాళ్ల పల్లి భాస్కర్, నేతుల సారంగపాణి, బండి చిన్ని, పెద్దకాసు మల్లయ్య, గడ్డం వెంకన్న పాల్గొన్నారు.

### నాసా స్పేస్ అగ్రికల్చర్ ప్రాజెక్టులో

## శ్రీ చైతన్య స్కూల్ రెండవ స్థానం



**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**

నాసా స్పేస్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్సులో భాగంగా రాష్ట్ర స్థాయి లో రెండవ స్థానంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు నిలిచారు. వివరాల్లోకెళ్తే ఇటీవల అంతర్జాతీయ నాసా(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆయా పాఠశాలల నుండి స్పేస్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్సును ఆహ్వానించి ంది. అందులో భాగంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు చేసిన స్పేస్ అగ్రికల్చర్ అండ్ ఫుడ్ ప్రొడక్షన్ ప్రాజెక్ట్‌కి రాష్ట్ర స్థాయిలో రెండవ బహుమతి రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆ పాఠశాల డైరెక్టర్లు మల్లెపాటి శ్రీధర్, శ్రీవిద్య, ఏజీయం సుజిత,కో ఆర్డినేటర్ నాగేశ్వర రావు,ప్రిన్సిపాల్ ఎస్.నాగరాజు, డీన్ శేఖర్,సాయి రెడ్డి లతో పాటు పాఠశాల సిబ్బంది వారికి మెమం టోలు ఇచ్చి అభినందించడం జరిగింది.

## పోరాటాలకు సిద్ధం కావాలి



**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంచిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షుడు వలబోజు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్రాములు ప్రసంగిస్తూ బీసీలకు స్థానిక సంస్థలలో మరియు విద్యా ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్స్ కై శాసనసభలో బిలులు ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపి నెలలు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమన్నారు.ఇద్దరు బిజెపి కేంద్ర మంత్రులు పార్లమెంటు సభ్యులు ఎందుకు ప్రధానమంత్రిని ఒప్పించలేకపోతున్నారో తెలుపాలన్నారు.లేనిచో రాష్ట్రంలో బిజెపికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి ప్రసంగిస్తూ అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులను బీసీ సంఘాల ప్రతినిధులను అఖిలపక్షంగా ఢిల్లీకి ప్రధానమంత్రి దగ్గరికి తీసుకు వెళ్లి ఒప్పిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి మాటలు నీటిమూటలే అయినాయని ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రత్యేక బాధ్యత తీసుకొని బీసీల రిజర్వేషన్లు అమలయ్యేటట్టుగా చర్యలు చేపట్టాలని లేనిచో బీసీల ఆగ్రహాన్ని చవి చూడవలసి వస్తుందని హెచ్చరించారు. బీసీ డిమాండ్లపై ప్రధాన మంత్రికి వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ ద్వారా పంపించారు. ఈ కార్యక్రమంలో జిల్లాసమితి సభ్యులుమేడిదిఅశోక్ ,చీకటి ప్రకాష్, చంద్రశేఖర్ చారి, గొడిశాల రాజు, వలబోజు కృష్ణ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు

**వేద న్యూస్, చందుర్తి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల బీజేవైఎం అధ్యక్షుడు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లను అందిస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి చందుర్తి బీజేవైఎం మండల అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం 20 వేల సైకిళ్లను పంపిణీ చేయాలని బండి సంజయ్ లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు . ఈ మేరకు నాణ్యమైన సైకిల్ కంపెనీల ద్వారా ఈ సైకిళ్లను పంపిణి చేస్తున్నారు. కొన్ని కార్పొరేట్ సంస్థల కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్స్ ద్వారా ఈ సైకిళ్లను కొనుగోలు చేశారు. ఈ సైకిళ్ల పంపిణీ ప్రారంభ కార్యక్రమానికి కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం వేదిక అయి నది. తొలుత కరీంనగర్ టౌన్‌లో పదవ తరగతి



చదువుతున్న బాల బాలికలకు అంది స్తున్నారు. ఈ సందర్భంగా అంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. బండి సంజయ్ కుమార్ పేద విద్యార్థుల కష్టాలను చూసి సైకిళ్ళను ఇవ్వడం చాలా ఆనందంగా ఉందన్నారు. పాఠశాల దూరంగా ఉన్న వాళ్ళు నడుచుకుంటూ వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉండేది. ఇప్పుడు ఆ కష్టాలు తీరనున్నాయని అన్నారు.ప్రతి సర్కార్ పాఠశాల లకు వీలైనంత త్వరగా పంపిణి త్వరలో నే చేయబోతున్నారని తెలిపారు.

## వికలాంగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి




**వేద న్యూస్, హన్మకొండ :**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల రూ. 6వేలు, అలాగే అన్ని రకాల పెన్షన్లు రూ.4000 పెంచాలని జిల్లా ఇన్చార్జి కందుకూరి సోమన్న మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంగాల జిల్లా సమీక్ష సమావేశం జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు హామీల మీద హామీలు ఇచ్చి తీరా అధికారంలో రాగానే వాటిని నెరవేర్చకుండా మోసం చేస్తోందని అన్నారు.

అధికారంలోకి వచ్చిన రోజు నుండి వికలాంగులకు రూ.6000 అలాగే మిగితా వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత,గీత బీడీ కార్మికుల పెన్షన్ 4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు. ముఖ్యమంత్రి పదవి బోగం అనుభవిస్తున్నాడే తప్ప పెన్షన్ దారుల కష్టాల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. పెన్షన్ లు పెంచకపోతే లక్షలాది మంది పెన్షన్ దారులు కాంగ్రెస్ కు దూరం అవుతారని అన్నారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూఈ నెల 29 న ఉమ్మడి జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ప్రతి గ్రామం నుండి పెన్షన్ దారులు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ జిల్లా సదస్సులో ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, ఉద్యమకారులు పాల్గొన్నారు.

## రెండురోజులు ఈ జిల్లాల్లో భారీ వానలు..

**వేద న్యూస్, హైదరాబాద్ :**

తెలంగాణలో ఈ నెల 18 వరకు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది. మంగళవారం ఆదిలాబాద్, నిజామాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం రాష్ట్రవ్యాప్తంగా గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడుతాయని పేర్కొంది. గురువారం భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. శుక్రవారం రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

### ఎమ్మెల్యేను కలిసిన

## గొర్రెల కాపర్ల సంఘం సభ్యులు



**వేద న్యూస్, బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన గొర్రెల కాపర్లు చాల మంది తమ వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. కోదురుపాక పాత గ్రామం నుంచి ఆరెందర్ కాలనీకి వచ్చిన అనంతరం గొర్రెల కాపర్లు అనేక వృత్తిపరమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. గడిచిన ఎనిమిదేళ్ల కాలంలో వారి సమస్యలకు ఎలాంటి పరిష్కారం లభించలేదు. ఈ సమస్యలపై మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్,ఆధ్వర్యంలో కరీంనగర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.గొర్రెల మేత కోసం ఐదు ఎకరాల స్థలాన్ని, గొర్రెల మంద కోసం షెడ్లను నిర్మించాలని ఎమ్మెల్యే,ని కోరడంతో వెంటనే జిల్లా కలెక్టర్ తో మాట్లాడటంతో పాటు లెటర్ రాశారు. గ్రామంలో 5 ఎకరాల స్థలాన్ని అతి త్వరలోనే కేటాయించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అలాగే గొర్రెల కాపర్ల మంద ఏర్పాటు చేసుకోవడానికి షెడ్లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. గొర్రెల కాపరుల సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకొని సానుకూలంగా స్పందించినందుకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,కి బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కూస రవీందర్,కి నాగుల వంశీ గౌడ్,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు..

## భూ భారతి నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**వేద న్యూస్,రాజన్న సిరిసిల్ల జిల్లా :**

భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ తెలిపారు.మంగళవారం సిసిఎల్ఏ లోకేష్ కుమార్ రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అదనపు కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారుఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో భూ సమస్యల పరిష్కారానికి వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వేగంగా పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.ఫైల్ ప్రాసెస్ మొత్తం ఆన్లైన్ పద్ధతిలో ప్రొసీజర్ ప్రకారం మాత్రమే నిర్వహించాలని, త్వోరలో దరఖాస్తు పెండింగ్ ఎక్కడ ఉన్నది చెక్ చేసుకునే అవకాశం ప్రజలకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. హై కోర్టు నుంచి వచ్చే తీర్పు మేరకు సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాల్సి ఉంటుందని, ప్రస్తుతం వాటినిమినహాయించి మిగిలిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు.ఈ సమావేశంలో సిరిసిల్ల రెవెన్యూ డివిజన్ అధికారీ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ డి సెక్షన్ సూపరింటెంట్ రామచంద్రం, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# అధ్యక్షునికి సన్మానం

**వేద న్యూస్, నెక్కొండ :**

నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బక్కి ఆశోక్ మూడవసారి ఎన్నికైన సందర్భంగా మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి సన్మానం చేశారు. వీరితోపాటు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులను మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇదినూరు సాయి కృష్ణ సన్మానించినారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ నాయకులు కక్కర్ల నాగయ్య, తాళ్లపల్లి భాస్కర్, తిరునాల్ నాయక్, మూడు బాలాజీ నాయక్, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ



**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో మంగళవారం జాతీయ ప్రకృతి వ్యవసాయ పథకంపైన విలసాగర్ క్లస్టర్ లోని రైతులకి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.బోయినిపల్లి మండలంలో ఈ పథకం క్రింద విలసాగర్ గ్రామంలోని 125 మంది రైతులను గుర్తించి వారికి శిక్షణ నిర్వహించారు.ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా వివిధ పంటల్లో దిగుబడులు సాధిస్తూ విషరహితమైనటువంటి రసాయన రహిత పద్ధతుల ద్వారా పంటల దిగుబడి పొందేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు, ప్రకృతి వ్యవసాయంపై పనిచేస్తున్న ఏవైఈఈ స్వచ్ఛంద సంస్థ స్థాపకుడు శ్రీకాంత్, రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో, రసాయన/క్రిమిసంహారక మందులు వాడకుండా పంటలను పండించడం వల్ల పెట్టుబడి తగ్గించుకుని, నాణ్యమైన దిగుబడి సాధించి, మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. దీని కొరకు ఒక దేశీ ఆవు ఉంటే చాలునని, జీవామృతం, భీజమృతం మొదలగునవి తయారు చేసుకొని, రసాయన ఎరువులు వాడకుండా పంటలు పండించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని ప్రణీత, ఏఈఓ రజిత పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్కూల్ విద్యార్థికి

# మొదటి బహుమతి



**- జిల్లా స్థాయి కామిక్ లెవల్ పోటీలలో**

**వేద న్యూస్,బోయినిపల్లి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం సిరిసిల్ల జిల్లాలోని గీత నగర్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు జిల్లా స్థాయి కామిక్ లెవెల్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో కొదురుపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని కుడుదుల మహేశ్వరి, తండ్రి ఎల్లయ్య,జిల్లా స్థాయిలో మొదటి స్థానం రావటం జరిగింది.మొదటి స్థానం గెలిచినందుకు పాఠశాలలో విద్యార్థులు, అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఇలాగే విద్యార్థులు అందరు భవిష్యత్తులో అనేక రంగాల్లో ముందుండాలి. ఉన్నత స్థానాలనుచేరుకోవాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

# అంగన్వాడీకి కుర్చీలు పంపిణీ



**వేద న్యూస్, చందుర్తి:**

చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో మంగళవారం అంగన్వాడీ పిల్లలకు ఎన్నారై అంబిరీ రాజు టీచర్ పుష్ప లత ఆధ్వర్యంలో 25 కుర్చీలు పంపిణి చేసారు.ఈ సందర్భంగా ఎన్నారై రాజు మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం వారు పిల్లలకు ప్రాథమిక విద్య పరిజ్ఞానం కల్పిస్తున్నారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహారాలు అందించడమే కాకుండా ఎన్నో అమూల్య సేవలు ప్రజలకు అందిస్తున్నారు. ప్రభుత్వమే కాకుండా ప్రజలు కూడ స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు అక్కడి పరిస్థితులను బట్టి చేస్తే బాగుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్వాడీ సిబ్బంది మంజుల,గ్రామ యువకులు అంబిరీ మహేష్, రామోజీ, విద్యాసాగర్, పాల్గొన్నారు.

# ప్రపంచంతో పోటీ మా ఆలోచన

**- పారిశ్రామిక పెట్టుబడులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు**

**- ఐకార్ యూనిట్ భూమి పూజ కార్యక్రమంలో సీఎం రేవంత్**



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**

పారిశ్రామిక రంగంలో పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ప్రోత్సాహకాలను అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పారిశ్రామిక రంగం అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రాయితీలు, అనుమతులను మంజూరు చేయడం వంటి సానుకూల వాతావరణం కల్పిస్తామని చెప్పారు.శామీర్‌పేట్ జీనోమ్ వ్యాలీలో ఐకార్ బయాలజిక్స్ కొత్త యూనిట్‌కు ముఖ్యమంత్రి మంగళవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, శాసనసభ్యులు పి. సుదర్శన్ రెడ్డి, ఐకార్ మేనేజింగ్ డైరెక్టర్ సూదిని ఆనంద రెడ్డితో పాటు అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలకు పిలుపునిచ్చారు. ఐటీ, ఎలక్ట్రిక్ వెహికిల్స్, ఫార్మా, బయో సైన్సెస్‌లతో పాటు ఇతర రంగాల్లో పెట్టుబడులతో ముందుకొచ్చే పారిశ్రామిక వేత్తలకు అన్ని విధాలుగా ప్రోత్సాహాన్ని అందిస్తామని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పెట్టుబడులకు చైనాకు ప్రత్యామ్నాయంగా పారిశ్రామిక రంగం భారత్ వైపు దృష్టి సారించగా, అందుకు అత్యుత్తమ గమ్యస్థానంగా తెలంగాణ ఉండాలన్న సంకల్పంతో పనిచేస్తున్నామన్నారు.తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీ పడాలన్నది మా ఆలోచన. 2047 నాటికి దేశం 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని నిర్దేశించగా, అందులో తెలంగాణ నుంచి 10 శాతం మేరకు కంట్రిబ్యూట్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నిర్దేశిత గడువు నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగాలని లక్ష్యంతో పెట్టుకున్నామని తెలిపారు. బల్క్ డ్రగ్స్, వాక్సిన్ల తయారీలో ప్రపంచంలోనే తెలంగాణకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయంటే ఇక్కడి పారిశ్రామిక వేత్తల కృషి ఎంతో ఉంది. కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని బయపెడుతున్న సమయంలో జినోమ్ వ్యాలీ నుంచే వ్యాక్సీన్లు తయారు చేసి దాదాపు వంద దేశాలకు సరఫరా చేసిన సందర్భం తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమన్నారు. ఈరోజు దేశంలో 33 శాతం వ్యాక్సీన్లు తెలంగాణ నుంచి ఉత్పత్తి అవుతుండగా, 40 శాతం మేరకు బల్క్ డ్రగ్స్ ఉత్పత్తు చేస్తున్నామంటే ఈ రంగాల్లో పెట్టుబడులు పెట్టిన వారు ఎంతో నిబద్ధతతో పనిచేస్తూ దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. ఈ మధ్య కాలంలో బయో, ఫార్మసీ రంగంలో కూడా ప్రపంచంలోని అత్యాధునిక విధానాలు అవలంభిస్తున్న పరిశ్రమలను అహ్వానించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని జినోమ్ వ్యాలీ పెట్టుబడుదారులకు స్వాగతం పలుకుతున్నామన్నారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందిస్తుంది. మీ మద్దతు కావాలి. పెట్టుబడులు పెట్టండి అని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు ఐకార్ లోగో ఆవిష్కరించగా, మంత్రి వివేక్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలి





**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**వేద న్యూస్, హనుమకొండ:**

కమలాపూర్‌లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి, ఐపి, లేబరేటరీ, ఫార్మసీ, ఎక్స్ రే యూనిట్, పేషంట్లకు అందించే ఆహారం కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రాలలోని ఆయా విభాగాలను సందర్శించి వాటి వివరాలను వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోర్టబుల్ ఎక్స్ రే మిషన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అందుకు కావలసినటువంటి ఫిలిమ్స్, రి ఏజెంట్స్ గురించి ఇండెంట్ చేయాలన్నారు. కమలాపూర్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న ప్రసూతి సేవల వివరాలను తెలుసుకొని గర్భిణీల చెక్ అప్, స్కాన్స్ సంఖ్య పెంచాలని అలాగే మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సాధారణ ప్రసవాలు అక్కడే జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ఆశాలు, ఏఎన్ఎం లతో ప్రత్యేకంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓకు సూచించారు. ఆరోగ్య కేంద్రానికి కావలసినటువంటి మందులు సెంట్రల్ డ్రగ్స్ స్టోర్ నుండి ఏ విధంగా అందుతున్నాయి, ఎలా రికార్డులు మెయింటైన్ చేస్తున్నారు స్టాక్ రిజిస్టర్ను పరిశీలించారు. వార్డులో అడ్మిట్ అయి ఉన్నటువంటి పేషెంట్స్ ను పలకరించి వారికి సేవలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. వార్డులో ఇద్దరు డయేరియాతో అడ్మిట్ అయిన పేషెంట్స్ ఉండడంతో వారికి అందుతున్న తాగునీటిని పరిశీలించాలని ఎంపీడీవోని ఆదేశించారు. కమలాపూర్‌లో ఏఏ రకముల టెస్టులు చేయడం జరుగుతున్నది అలాగే తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్‌కి ఏఏ పరీక్షల నిమిత్తం శాంపుల్స్ పంపిస్తున్నారనే వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న శానిటేషన్ సిబ్బంది వివరాలను తెలుసుకొని ఆస్పత్రిని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ గౌతమ్ చౌహాన్, డిఎంఅండ్‌హెచ్ ఓ అప్పయ్య, సిహెచ్సి సూపరింటెండెంట్ డాక్టర్ నరేష్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగరాజు, హెచ్ఈఓ రవీందర్, పిహెచ్ ఎన్ లీలావతి, టిబి నోడల్ పర్సన్ ప్రభాకర్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రమౌళి నాగరాజు, ఆరోగ్య పర్యవేక్షకురాలు అమృతమ్మ, ఆరోగ్య మిత్ర రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల బరిలో సిపిఐ



**వేద న్యూస్, కరీంనగర్**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అన్ని స్థానాల్లో పోటీకి సిద్ధంగా ఉందని. ఎన్నికల బరిలో నిలిచేందుకు సిపిఐ శ్రేణులు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మంగళవారం జమ్మికుంటలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో సిపిఐ పోటీ చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే మండలాల వారిగా పార్టీ అంతర్గత సమావేశాలు నిర్వహించుకుంటూ కార్యాచరణను రూపొందించుకుంటూ ముందుకు వెళ్తామని స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిపిదేయంగా ఎన్నికల బరిలో నిలుస్తామని హుజురాబాద్ నియోజకవర్గంలో ఎంపిటిసి, జడ్పిటిసి స్థానాలకు పోటీ చేస్తామని ఇందుకు అనుగుణంగా క్యాడర్ ను సన్నద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నేటికీ అర్హులకు పంపిణీ చేయకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కోట్ల రూపాయలు వెచ్చించి డబుల్ బెడ్ రూమ్లు నిర్మించి పేదలకు పంచకపోవడంతో అవి శిథిలావస్థకు చేరుకుంటున్నాయని అదేవిధంగా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తుందని అటు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇటు కాంగ్రెస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయకపోవడం పేదల పట్ల ఆపార్టీలకు ఎంత ప్రేమ ఉందో తెలియ జేస్తుందని అన్నారు.

తక్షణమే జమ్మికుంట మండలంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ లలో ఇండ్లను పంపిణీ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకొని అర్హులైన వారందరికీ సిపిఐ ఆధ్వర్యంలో ఆక్రమిస్తామనిఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో జమ్మికుం ట, ఇల్లందకుంట సిపిఐ మండల కార్యదర్శిలు గజ్జి ఐలయ్య, మాదారపు రత్నాకర్ నాయకులు బొజ్జం రామ్ రెడ్డి, సారయ్య, శంకర్, రాజయ్య పాల్గొన్నారు.



## బీసీ బాలికల హాస్టల్‌కు

# వాటర్ ఫిల్టర్ బహుకరణ

**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండల కేంద్రంలోని వెనుకబడిన తరగతుల బాలికల హాస్టల్ కు శాయంపేటకు చెందిన క్రీస్తు శేషులు బాసని శంకరయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు వినయ భూషణ్, శైలేష్ కుమార్ వాటర్ ఫిల్టర్ ను బహుకరించారు. ఈ మేరకు శంకరయ్య సోదరుడు బాసని సుబ్రహ్మణ్యం మంగళవారం హాస్టల్ రూపాయలు 25 వేల విలువగల వాటర్ ఫిల్టర్ ను హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సుష్మాకు అందజేసి ఫిట్టింగ్ చేయించి హాస్టల్ బాలికలకు పరిశుభ్రమైన తాగునీరు కోసం చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా హాస్టల్ బాలికలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చైర్మన్ సామల బిక్షపతి, హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాస్‌కు అభినందనలు

# తెలిపిన అధ్యాపకులు



**వేద న్యూస్, హనుమకొండ ఎడ్యుకేషన్ :**

కాకతీయ విశ్వవిద్యాలయంలో మంగళవారం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ హెచ్ఆర్ఎమ్ డిపార్ట్మెంట్ విభాగాధిపతిగా నియమితులైన డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్ చార్జి తీసుకున్న సందర్భంగా శాలువాతో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం తరపున అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డా. శ్రీధర్ కుమార్ లోద్, పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకన్న, పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ బివోఎస్ డాక్టర్ గడ్డం కృష్ణ, బయో కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ మధుకర్ రావు, అధ్యాపకులు డాక్టర్ ఓ రవీందర్, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

# ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ల గడువు పెంపు

**వేద న్యూస్, ములుగు**

ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ల జూలై 30 వరకు గడువు పెంచడం జరిగింది కావున ములుగు జిల్లా లో ఉన్న పదవ తరగతి పూర్తి చేసి అనివార్య కారణాల వల్ల రెగ్యులర్ ఇంటర్ చదవలేక పోయిన వారు మరియు రెగ్యులర్ ఇంటర్ ఫెయిల్ యినవారు ఓపెన్ ఇంటర్ చేయడానికి అర్హులు కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఓపెన్ ఇంటర్ కో ఆర్డినేటర్ మరియు ప్రిన్సిపాల్ భగవద్గీత,కో ఆర్డినేటర్ గుర్రం కిరణ్ ఒక ప్రకటనలో తెలిపినారు.అడ్మిషన్ల కు 7396688474 ఈ నంబర్ ను సంప్రదించండి.

వేద న్యూస్

బుధవారం జులై 16, 2025

## ఆహారం బదులు విషం పెడితే
# రేవంత్ రెడ్డి ఊరుకుంటాడా..?



**హైదరాబాద్, వేద న్యూస్:**

గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ ఘటనలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహారం బదులు విషం పెడితే రేవంత్ రెడ్డి ఊరుకుంటాడా? అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.ఏడాది కాలంలో వేల మంది విద్యార్థులు కల్తీ ఆహారంతో ఫుడ్ పాయిజన్‌కు గురవడం, వంద మందికి పైగా విద్యార్థులు చనిపోవడం ప్రభుత్వ పూర్తిస్థాయి వైఫల్యం అని కేటీఆర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి దీనికి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలు జరిగిన తరువాత కూడా ప్రభుత్వం పట్టించుకోకపోవడం రేవంత్ నియంతృత్వ అమానవీయ పాలనకు నిదర్శనం. రేవంత్ రెడ్డి ఇంత మంది విద్యార్థులు అనారోగ్యం పాలైనా, ఆత్మహత్యలు చేసుకున్నా, మరణాల పాలయ్యినా పట్టించుకోకపోవడం నేరపూరిత నిర్లక్ష్యం అని కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురుకుల విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజనింగ్, మరణాల అంశాన్ని ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు తీసుకువచ్చా. ఈ అంశాన్ని మేము ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చిన ప్రతిసారి మంత్రులు కంటి తుడుపు చర్యలతో పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారని కేటీఆర్ తెలిపారు.ఎన్నిసార్లు చెప్పినా ప్రభుత్వం ఈ విషయంలో పట్టించుకోలేదు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఇంతటి అమానవీయ సంఘటనలపై చర్యలు తీసుకోవాలి. రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఒక్క సమీక్ష చేయడానికి కూడా సమయం కేటాయించలేకపోయారని రేవంత్ రెడ్డిపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. పిల్లలు కలిగిన ఒక తండ్రిగా అడుగుతున్నా. ఈ అంశంలో ముఖ్యమంత్రిగా కాకుండా కనీసం ఒక తండ్రిగా అయినా రేవంత్ రెడ్డి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నా. తన పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఆహారం బదులు విషం పెడితే ముఖ్యమంత్రి ఊరుకుంటాడా? అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు. ఇదే పరిస్థితి రేవంత్ రెడ్డి పిల్లలకు జరిగితే కూడా ఇలానే వదిలేస్తారా? అని ప్రశ్నించారు. దయచేసి రేవంత్ రెడ్డి ఈ అంశాన్ని గంభీరంగా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నా. రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంతో మన కుటుంబసభ్యులు, మీ కుటుంబసభ్యులు నష్టపోతే మీరు ఊరుకుంటారా? మీ పిల్లలకు ప్రభుత్వం విషం కలిపిన ఆహారం పెడితే మౌనంగా ఉంటారా? ఇన్ని దారుణాలు జరుగుతున్నా బాధ్యత ఎవరిది? ముఖ్యమంత్రి గతంలో అన్నట్లే ఇప్పుడు ఎవరు బాధ్యులు? ఎవరినీ ఉరితీయాలో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# పోలీసుల ముందు లొంగిపోనున్న మావోయిస్టు



**హైదరాబాద్, వేద న్యూస్:**

వరుస ఎన్‌కౌంటర్లలో పెద్ద సంఖ్యలో క్యాడర్‌ను కోల్పోతున్న మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మావోయిస్టు కీలక నేతలు ఆత్రం లచ్చన్న, ఆత్రం అరుణ పోలీసులు ఎదుట లొంగిపోనున్నారు. సాయంత్రం 4 గంటలకు రామగుండం పోలీస్ కమిషనర్ ఎదుట లొంగిపోతున్నారు. 30 ఏండ్లుగా అజ్ఞాతంలో ఉంటున్న లచ్చన్న.. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్‌గా ఉన్నారు. ఆయన స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా. ఇక ఆత్రం అరుణ బస్తర్‌లో డివిజన్ కమిటీ సెక్రెటరీగా ఉన్నారు.వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులు అనే పదం వినబడకుండా చేస్తాని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 'ఆపరేషన్ కగార్' చేపట్టిన భద్రతా బలగాలు మావోయిస్టులు కనిపిస్తే చాలు అంతమొందిస్తున్నారు. ఈఏడాది ఇప్పటివరకు 357 మంది మావోయిస్టులు చనిపోయారు. అత్యధికంగా దండకారణ్యంలో 281 మందిని మట్టుబెట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు పెద్దసంఖ్యలో లొంగిపోతున్నారు.

**దండకారణ్యంలో కోలుకోలేని దెబ్బ**

ఆపరేషన్ కగార్‌తో దండకారణ్యంలో మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఏడాది 357 మంది మావోయిస్టులను జవాన్లు హత్య చేసినట్లు మావోయిస్టు పార్టీ ప్రకటించింది. ఈ మేరకు గోండి మాండలికం, ఇంగ్లిషులో 24 పేజీల బుక్‌లెట్‌ను విడుదల చేసింది. వీరిలో 136 మంది మహిళలు, నలుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 15 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఉన్నారని వెల్లడించింది. దండకార్యణంలో అతిపెద్ద నష్టాన్ని చవిచూశామని, 281 మంది మావోయిస్టులను కోల్పోయామని అందులో పేర్కొంది. హత్యకు గురైన తమ అనుచరుల జ్ఞాపకార్థం జూలై 28 నుంచి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాన్ని జరపాలని పిలుపునిచ్చారు.

# మమ్మల్ని ఎందుకు హౌస్ అరెస్టులు చేశారు..?



**హైదరాబాద్, వేద న్యూస్:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొనగాడు అయితే మమ్మల్ని ఎందుకు హౌస్ అరెస్టులు చేశారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యేలు బూడిద భిక్షమయ్య గౌడ్, కంచర్ల భూపాల్ రెడ్డి, బొల్లం మల్లయ్య యాదవ్, బీఆర్ఎస్ నేతలు కృష్ణారెడ్డి, ధర్మేందర్ రెడ్డి, కృష్ణతో కలిసి గాదరి కిశోర్ మీడియాతో మాట్లాడారు.రేవంత్ రెడ్డి పాడిందే పాట.. అన్నట్లు నిన్న మాట్లాడారు. నల్గొండ జిల్లాకు సీఎం వచ్చారు.. కాబట్టి జగదీష్ రెడ్డిని తిట్టారు. నిన్న సీఎం పర్యటనను అడ్డుకుంటామని మేము ఎక్కడా చెప్పలేదు. తుంగతుర్తి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వంత ఊర్లో రైతు రుణమాఫీ అయిందో లేదో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.రేవంత్ రెడ్డి ఏమైనా ఆరు ఫీట్లు ఉన్నాడని మూడు ఫీట్లు గురించి మాట్లాడుతున్నాడా..? జగదీష్ రెడ్డి 30 ఫీట్లు దించుతున్నాడని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారు. ఉరి తీయాల్సింది రేవంత్ రెడ్డిని. సోడా కలిపినంత ఈజీ కాదు గోదావరి నీళ్లు ఇచ్చుడు అని సీఎం అంటున్నారు. కానీ బిఆర్ఎస్ హయాంలో మేము తుంగతుర్తికి గోదావరి నీళ్లు ఇచ్చాము. తుంగతుర్తి నియోజకవర్గంలో మూడు కొత్త మండలాలు అయితే రెండు మండలాలకు బిల్డింగులు ఎట్లా మంజూరు చేశావు రేవంత్ రెడ్డి. రేవంత్ రెడ్డి గోడల మీద రాతలు రాసి గోడలు దూకి రాలేదా? అని నిలదీశారు.జగదీశ్ రెడ్డికి గంజి ఉందో బెంజ్ ఉందో నాగారం వచ్చి చూడు రేవంత్ రెడ్డి. నిన్న తుంగతుర్తిలో వైన్స్ షాప్ దొంగను పక్కన కూర్చోబెట్టి ఓటుకు నోటు దొంగ మాట్లాడారు. రేవంత్ రెడ్డి జీవితం క్లబ్బులతో, పబ్బులతో స్టార్ట్ అయింది. జూబ్లీహిల్స్ క్లబ్‌లో మెంబర్‌గా జాయిన్ అయ్యి రేవంత్ రెడ్డి అందరిని బ్లాక్ మెయిల్ చేశారు. సాగర్ నీళ్లు మాకు రాకుండా ఖమ్మం తీసుకువెళుంటే నీళ్ల మంత్రి ఉత్తమ్ మాట్లాడటం లేదు. దేవాదుల ఎక్కడ ఉందో తెలియనివాడు దేవాదుల నుంచి తుంగతుర్తికి నీళ్లు తెస్తానని అంటున్నారని మాజీ ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.పింఛన్లు కట్ చేస్తాము, ఇందిరమ్మ ఇళ్ళు, డ్వాక్రా రుణాలు ఇవ్వమని భయపెట్టి తుంగతుర్తి మీటింగ్‌కు ప్రజలను తీసుకువచ్చారు. ప్రభుత్వం మీటింగ్‌లో జై కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటివరకు జై తెలంగాణ అని రేవంత్ రెడ్డి అనలేదు. కర్ణాటక రాష్ట్రానికి చెందిన మల్లికార్జున ఖర్గే జై తెలంగాణ అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ద్రోహి. కేసీఆర్ తిట్టకపోతే ప్రజలు నన్ను మర్చిపోతారని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. రేవంత్ రెడ్డికి దేవుడు మంచిబుద్ధి ప్రసాదించాలి అని మాజీ ఎమ్మెల్యే కిశోర్ పేర్కొన్నారు.



## అధికారులను మోసం చేస్తున్న
# భూకబ్జాదారులు

**- తప్పుడు ఆరోపణలతో మానసికంగా హింసిస్తున్నారు**

**- మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య**

**వేద న్యూస్, జమ్మికుంట:**

తప్పుడు ఆరోపణలు చేస్తూ తనను మానసికంగా హింసిస్తున్నారని, ప్రజల్లో తనను ఒక తప్పుడు వ్యక్తిగా చూపిస్తున్నారని కోరపల్లి మాజీ సర్పంచ్ బోయిని సమ్మయ్య తెలిపారు.జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కోరపల్లి గ్రామ చర్చి పాస్టర్ ఆకనపల్లి అనిల్, గీరబోయిన శ్రీనివాస్, పింగిలి రాకేష్, పింగిలి చక్రపాణి, కందికట్ల మధుసూదన్ లు కలిసి అనధికారంగా తప్పుడు పత్రాలు సృష్టించి ప్రభుత్వ అధికారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వాళ్ల అక్రమాలకు సహకరిస్తలేనని కొన్ని ఏండ్లుగా తనను.. రాజకీయంగా కొంతమంది గిట్టని వ్యక్తుల సహకారంతో ఆరోపణలు చేస్తూ భూభారతిలో తనపై ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. రోడ్లపై బైఠాయిస్తూ తనని మానసికంగా హింసిస్తున్నారని, వారి అక్రమాలకు సహకరించనందున వారు తనపై కక్ష కట్టారని, వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వారి అక్రమాలకు సంబంధించిన పూర్తి ఆధారాలు తన దగ్గర ఉన్నాయని, వాటితో వారిని శిక్షించాలన్నారు. వారి అక్రమాలకు సంబంధించిన పూర్తి ఆధారాలతో కరీంనగర్ కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ఫిర్యాదు చేశానని స్పష్టం చేశారు. తనకు న్యాయం చేయాలని సమ్మయ్య ఉన్నతాధికారులను కోరారు.

# తహశీల్దార్‌కు చిరు సన్మానం




**వేద న్యూస్, ఎల్కతుర్తి :**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ తహశీల్ ఆఫీసులో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ ప్రసాద్ రావును తెలంగాణ రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, ఎల్కతుర్తి మండల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా రిపోర్టర్లు మర్యాదపూర్వకంగా మంగళ వారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. మండల పరిధిలోని ప్రజల సమస్యలు అన్ని విధాల పరిశీలించి ప్రతి ఒక్కరికి సహకరించి వారి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యలు పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని తహశీల్దార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా రిపోర్టర్స్ శ్రీ రామోజు సతీష్ చారి, కందుకూరి రాజు, నార్లగిరి మహేందర్, కందుకూరి మహేష్ చారి, అంబాల బాబు, సీనియర్ అసిస్టెంట్ నెహ్రూ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోదాడి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్
# విభాగం నూతన రికార్డు

మొదటిపేజీ తరువాయి

సాధించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్ ఇంటర్వ్యూలలో అత్యధికంగా ఫెడరల్ బ్యాంకు ఒక విద్యార్థికి రూ. 16 లక్షల వార్షిక వేతనం, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మరో విద్యార్థికి రూ. 8 లక్షల వార్షిక వేతనంతో ఉద్యోగాలు అందజేశాయి. ఉద్యోగాలు పొందిన విద్యార్థులను వర్సిటీ ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేష్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, విభాగం హెడ్ ప్రొఫెసర్ జహంగీర్, డీన్ ప్రొఫెసర్ శ్రీరాములు, బీవోఎస్ చైర్మన్ ప్రొఫెసర్ స్మిత సాంబ్రాణి, డాక్టర్ విద్యాసాగర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ అదుపులో రిటైర్డ్
# ఈఎన్సీ మురళీధర్‌రావు..

**హైదరాబాద్, వేద న్యూస్:**



నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌రావును ఏసీబీ అదుపులోకి తీసుకున్నది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు ఆయనపై కేసు నమోదుచేశారు. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంపై దాడి చేసిన అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అదేవిధంగా హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్‌తోపాటు మొత్తం పది చోట్ల మురళీధర్‌రావు బంధువులు, సన్నిహితుల ఇండ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈఎన్సీగా పనిచేస్తుండగా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వచ్చాయి.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073